# తొలి అక్షరం

చైర్మెన్ & ఎడిటర్ పస్తం సైదులు

## తెలుగు దినపత్రిక

Epapper www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు సంపుటి : 01 సంచిక - 204 పేజీలు - 6 ఆదివారం 16 జూన్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## జస్టిస్ నరసింహారెడ్డికి కేసీఆర్ ఘాటు లేఖ

- కమిషన్ నుంచి స్వచ్ఛందంగా వైదొలగాలని డిమాండ్...
- రూల్స్‌కి విరుద్ధంగా కమిషన్ ధోరణి
- నిష్పక్షపాతంగా విచారణ జరగాలి
- కమిషన్ చైర్మన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు
- అందుకే బాధ కలిగింది
- విద్యుత్ కొనుగోళ్లపై 12 పేజీల లేఖ రాసిన కేసీఆర్
- విద్యుత్ సంక్షోభంలో ఉన్న తెలంగాణను గట్టెక్కించాం
- రాజకీయ కక్షసాధింపు ధోరణితతో కమిషన్ ఏర్పాటు చేశారు
- విచారణకు హాజరైనా ప్రయోజనం ఉండదని ఆగిపోయామన్న కేసీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 15:** జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ 12 పేజీల లేఖ రాశారు. విద్యుత్ కొనుగోళ్లపై ఆయన కమిషన్‌కు లేఖ రాశారు. రాజకీయ కక్షసాధింపు ధోరణితోనే ఈ కమిషన్‌ను ఏర్పాటు చేశారని ఆరోపించారు. తమ హయాంలో కరెంట్ విషయంలో గణనీయ మార్పులు చూపించామని పేర్కొన్నారు. 24 గంటల విద్యుత్‌ను అందించినట్లు తెలిపారు. విద్యుత్ సంక్షోభంలో ఉన్న తెలంగాణను తాము అసాధారణ నిర్ణయాలతో గట్టెక్కించామన్నారు. తనపై కమిషన్ చైర్మన్ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. చైర్మన్ వ్యాఖ్యలు తనకు బాధ కలిగించినట్లు చెప్పారు. పదేళ్లు సీఎంగా చేసిన తన పేరును ప్రస్తావించారన్నారు.

### సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణాలు

థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం కాలుష్యం, నిర్మాణ వ్యయం ఎక్కువ అని, అందుకే తాము సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణాలు చేపట్టినట్లు ఆ లేఖలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దురుద్దేశ్యంతోనే తనపై, గత ప్రభుత్వంపై ఆరోపణలు చేసి అప్రతిష్టపాలు చేసే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజకీయ కక్షతో వేసిన ఈ కమిషన్ నుంచి నరసింహారెడ్డి స్వచ్ఛంధంగా వైదొలగాలని సూచించారు. ఆయన కూడా తెలంగాణ బిడ్డేనని వ్యాఖ్యానించారు. కమిషన్ విచారణ పారదర్శకంగా లేదన్నారు. విచారణ పూర్తి కాకుండానే ప్రెస్ మీట్ పెట్టారని పేర్కొన్నారు.

### ఈఆర్సీ తీర్పులపై కమిషన్లు వేయొద్దు

కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందని విమర్శించారు. వాస్తవానికి 15న కమిషన్ ఎదుట హాజరై సమాధానం ఇవ్వాలని భావించానని.. కానీ, విచారణ పారదర్శకంగా లేకపోవడంతో తాను హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదని ఆగిపోయినట్లు చెప్పారు. విచారణ నిష్పక్షపాతంగా జరగడం లేదని అర్థమైం దన్నారు. అన్నింటా తాము చట్టాలను, నిబంధనలను పాటిస్తూ ముందుకు సాగామ న్నారు. కేంద్ర, రాష్ట్ర అనుమతులు ముందుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈఆర్సీ సంస్థలు వెలువరించిన తీర్పులపై కమిషన్లు వేయకూడదన్నారు. కమిషన్లు వేయకూడదన్న విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు.




## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 15 :** తెలంగాణలో భారీగా ఐఏఎస్ ల బదిలీలు జరిగాయి మొత్తం 20 మంది కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.జయశంకర్ భూపాల్ పల్లి కలెక్టర్ గా రాహుల్ శర్మ,ఖమ్మం కలెక్టర్ గా మొజామిల్ ఖాన్, నాగర్ కర్నూలు కలెక్టర్ గా సంతోష్, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కరీంనగర్ కలెక్టర్ గా అనురాగ్ జయంతి, కామారెడ్డి కలెక్టర్ గా ఆశిష్ సాంగ్వాన్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా జితేష్ వి పాటిల్,నారాయణపేట కలెక్టర్ గా సిక్తా పట్నాయక్, పెద్దపల్లి కలెక్టర్ గా కోయ శ్రీహర్ష, హన్మకొండ కలెక్టర్‌గా ప్రావీణ్య జగిత్యాల కలెక్టర్‌గా సత్య ప్రసాద్, మహబూబ్ నగర్ కలెక్టర్‌గా విజయేంద్ర బోయి, మంచిర్యాల కలెక్టర్‌గా కుమార్ దీపక్, వికారాబాద్ కలెక్టర్‌గా ప్రతిక్ జైన్, నల్గొండ కలెక్టర్‌గా నారాయణ రెడ్డి, వనపర్తి కలెక్టర్‌గా ఆదర్శ్ సురభి, సూర్యాపేట కలెక్టర్‌గా తేజస్ నందలాల్ పవార్, వరంగల్ కలెక్టర్‌గా సత్య శారదా దేవి,ములుగు కలెక్టర్‌గా టీఎస్‌దివాకరా,నిర్మల్‌కలెక్టర్‌గా అభిలాష అభినవ్ బదిలీ అయ్యారు.



## కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి...

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 15:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించారు. సీఎంతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవి గుప్త ఉన్నారు.ఈ సందర్భంగా సీఎం వర్షాకాలం ప్రారంభం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు యూనిట్ గా తీసుకుని డిజాస్టర్ మేనేజ్మెంట్ ను ఇంటిగ్రేట్ చేయాలని తెలిపారు. ఔటర్ లోపల ఉన్న సీసీ కెమెరాలన్నింటినీ వీలైనంత త్వరగా కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు.అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు 2లో

## కేసీఆర్.. చట్టబద్ధ కమిషన్‌నే తప్పుపడతారా?

- కేంద్ర మంత్రి బండి సంజయ్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 15 :** విద్యుత్ కొనుగోలు వ్యవహారంపై విచారణకు చట్టబద్ధంగా ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌నే కేసీఆర్ తప్పుపడతారా?అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఈమేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. "విచారణ కమిటీ ఛైర్మన్ వైదొలగాలని బెదిరించడం ముమ్మాటికీ ధిక్కరణే. కమిషన్ ఏర్పాటే తప్పయితే కోర్టుకు ఎందుకు వెళ్లలేదు?అక్రమాలకు పాల్పడకపోతే విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవినీతిపై వాస్తవాలెందుకు వివరించడం లేదు. తెలంగాణ ఉద్యమంలో జస్టిస్ నర్సింహారెడ్డి నిజాయతీ, ధైర్యసాహసాలను ప్రశంసించిన సంగతి మర్చిపోయారా? మీ తప్పిదాలను ఈఆర్సీపై నెట్టేసి తప్పించుకోవాలనుకుంటున్నారా? చేసిన తప్పులు, అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు కేసీఆర్ ఎంతకైనా తెగిస్తారనడానికి ఫోన్ ట్యాపింగ్ నిదర్శనం. కోర్టు పరిధిలో ఉన్న ఫోన్ ట్యాపింగ్ అంశంపై అడ్డగోలుగా మాట్లాడి సుప్రీంకోర్టు ద్వారా చీవాట్లు తిన్న నేత కేసీఆర్. విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం, గొర్రెల పంపిణీపై విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేయడం అనేక అనుమానాలు కలిగిస్తోంది. కేసీఆర్ సహా బాధ్యులను అరెస్టు చేసి వాస్తవాలను ప్రజల ముందుంచి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి" అని బండి సంజయ్ ప్రకటనలో పేర్కొన్నారు.



## వైఎస్ జగన్‌కు భారీ షాక్ ఇచ్చిన రేవంత్ రెడ్డి..

- లోటస్ పాండ్‌లో కూల్చివేతలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 15 :** ఏపీ మాజీ సీఎం జగన్‌కు తెలంగాణ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. హైదరాబాద్ లోని జగన్ నివాసం లోటస్ పాండ్ ముందు అక్రమ నిర్మాణాలు ఉండడాన్ని గుర్తించిన జీహెచ్ఎంసీ అధికారులు వాటిని కూల్చి వేశారు.రహదారిని ఆక్రమించి జగన్ భద్రతా సిబ్బంది కోసం నిర్మించిన షెడ్‌లను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేశారు.గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వైఎస్ జగన్ ఇంటి వద్ద అక్రమ కట్టడాలు ఉండడంతో స్థానికులు జీహెచ్ఎంసీకి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై జీహెచ్ఎంసీ అధికారులుర కొలతలు వేసి కొంత మేర రోడ్డు ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. రోడ్డు అక్రమణకు గురవ్వడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడడంతో ఆయనకు ఇదివరకే నోటీసులు ఇచ్చారు. నోటీసులకు వైఎస్ జగన్ స్పందించకపోవడంతో జీహెచ్ఎంసీ అధికారులు శనివారం లోటస్ పాండ్ ముందు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.అయితే ఏపీలో జగన్ సీఎంగా ఉన్నప్పుడు అప్పట్లో తెలంగాణ సీఎంగా ఉన్న కేసీఆర్ ఆయనకు సపోర్ట్‌గా ఉండేవారు. అయితే ఇప్పుడు రెండు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలు మారాయి. తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ రాగా.. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాయి. అయితే ఏపీ సీఎం చంద్రబాబుకు, సీఎం రేవంత్ రెడ్డికి మధ్య మంచి స్నేహం ఉంది. జగన్ ఇంటి ముందు అక్రమణ తొలగింపు విషయంలో చంద్రబాబు హస్తం ఉందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.ఇదంతా చంద్రబాబునే వెనుక ఉండి చేయిస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే ఇది పూర్తిగా తెలంగాణ విషయం అని ఏపీ ప్రభుత్వానికి ఇందులో ఎటువంటి సంబంధం లేదని కూటమి నేతలు అంటున్నారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి...

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను అడిగి తెలుసుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు. ఇప్పటికే 141వరద తీవ్రత ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు వారికి తెలిపారు. వరద నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. నీరు ఎక్కువ వచ్చి చేరే ప్రాంతాల నుంచి సునాయాసంగా వరద నీరు వెళ్లేలా వాటర్ హార్వెస్ట్ లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రోడ్డుపై నీరు నిల్వకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఫిజికల్ పోలీసింగ్ విధానం ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చరపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. ఎఫ్ఎం రేడియో ద్వారా ట్రాఫిక్ అలర్ట్స్ హైదరాబాద్ ప్రజలకు అందించేలా ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది కొరత లేకుండా హొమ్ గార్డుల రిక్రూట్ మెంట్ చేపట్టాలని ఆదేశించారు.

## బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహిస్తాము : మంత్రి కొండా సురేఖ



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 15:** బోనాల పండగను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. 2024 జులై 7వ తేదీ నుండి జరిగే బోనాల పండుగ ఏర్పాట్లను మంత్రి కొండా సురేఖ సమీక్ష నిర్వహించారు. తర్వాత మీడియాతో ఆమె మాట్లాడుతూబోనాల పండుగ ఏర్పాట్లపై అన్ని శాఖల సమన్వయముతో ముందుకు వెళ్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టెంపుల్స్ వద్ద అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.గత ప్రభుత్వంలో లాగా అరకొర సౌకర్యాలతో కాకుండా ఈ సంవత్సరం మరింత వైభవంగా బోనాల పండుగను నిర్వహిస్తామని మంత్రి కొండా సురేఖ అన్నారు.రూ. 25 కోట్లు ఫండ్స్ విడుదల చేయించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో తాను మాట్లాడుతానని తెలిపారు. ఆర్టీసీ కుడా స్పెషల్ బస్సులు నడపాలని ఆదేశాలు జారీ చేస్తామని,త్వరలోనే బోనాల తేదీలు , పూర్తి సమాచారంతో కాలెండర్ ను విడుదల చేస్తామన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి బర్త్ డే.. సీఎం రేవంత్ రెడ్డి విషెస్..




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 15:**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టిన రోజు నేడు ఈసందర్భంగా పలువురు ఆయనకు జన్మదిన శుభకాంక్షలు తెలిపారు.. అలాగే ట్విట్టర్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ విషెస్ తెలిపారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.భగవంతుడు మీకు ఆయురారోగ్యాలను, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఈ ట్వీట్‌కు సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా భట్టితో నవ్వుతూ దిగిన ప్రత్యేకమైన ఫొటోను సీఎం జత చేశారు.

# విడతల వారీగా రైతు రుణమాఫీ

**- రేవంత్ ప్రభుత్వం కొత్త ఆలోచన**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 15 :** ఎలాగైనా రుణ మాఫీ చేసి తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది. జులై 15 నుంచి దశలవారీగా రుణమాఫీ చేయాలని సూచనప్రాయ నిర్ణయం తీసుకున్నారు. గడువు ముంచుకొస్తుందడంతో ఆగస్టు 15లోగా రూ. 2 లక్షల రైతు రుణమాఫీకి ప్రభుత్వం కొత్త మార్గాలను అన్వేషిస్తోంది. జులై 15 నుంచి రూ.50వేల లోపు, ఆ తర్వాత రూ. 75వేలు, రూ.లక్ష.. ఇలా పెంచుతూ బ్యాంకులకు జమ చేసే విధానాన్ని పరిశీలిస్తోంది. రైతుల్లో 70% మందికి రూ. లక్ష లోపు రుణం ఉన్నట్లు అంచనా. తొలి దశలో వీరికి మాఫీ చేసి మిగిలిన వారికి ఆగస్టు 15లోగా జమ చేయాలనే అంశంపైనా చర్చ సాగుతోంది.

### 30వేల కోట్లు అవసరమని అంచనా..

నిధుల లభ్యతపై స్పష్టత వచ్చాక అర్హుల గుర్తింపు ప్రక్రియ మొదలవుతుందట. ఇక అటు రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా పథకాలకు 2 నెలల్లో రూ. 30 వేల కోట్లు అవసరమని ప్రభుత్వ వర్గాల అంచనా. ఆగస్టులోగా ఆ మేర రుణాలు తీసుకుంటేనే స్కీమ్ ల అమలు సాధ్యమని సమాచారం. బాండ్ల విక్రయం ద్వారా అప్పు తీసుకోవాలని నిర్ణయించింది. అయితే ఏప్రిల్, మేలో రూ. 8,246 కోట్లు సేకరించగా.. మరో రూ. 2వేల కోట్లు 3 రోజుల్లో తీసుకొనుంది. ఈ ఏడాది కోటాలో మరో రూ. 30 వేల కోట్లు తీసుకునేందుకు ఆర్బీఐ అంగీకరిస్తుందా..? అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది.



### రుణమాఫీ కోసం ప్రభుత్వ భూములు కుదువ

రైతుల రుణమాఫీ అమలు కోసం వృథాగా ఉన్న ప్రభుత్వ భూములను బ్యాంకుల్లో కుదువపెట్టి లోన్లు తీసుకోవాలని భావిస్తున్నది. ఇట్లయితే రైతుల పంట రుణాలన్నీ ఒకేసారి మాఫీ చేయొచ్చని, ఆర్థిక పరిస్థితి మెరుగుపడగానే తనఖాపెట్టిన భూములను మెల్లమెల్లగా విడిపించుకోవచ్చని ఆలోచన చేస్తున్నది. ఈ మేరకు రంగారెడ్డి, మేడ్చల్మల్కాజిగిరి జిల్లాల్లో 760 ఎకరాలను ప్రభుత్వం గుర్తించింది. వీటి విలువ దాదాపు రూ.48 వేల కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వీటిలో కొన్ని భూములను బ్యాంకుల్లో తనఖా పెట్టడం ద్వారా కనీసం రూ.15 వేల కోట్ల నుంచి రూ.20 వేల కోట్ల వరకు ఏకకాలంలో సమకూర్చుకోవాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆర్బీఐ గవర్నర్తో ఉన్నతాధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు.

### సీఎం ముందు పలు ప్రతిపాదనలు..

ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 15వ తేదీలోగా రూ.2 లక్షల లోపు క్రాప్ లోన్లు మాఫీ చేస్తామని సీఎం రేవంత్రెడ్డి హామీ ఇచ్చారు. ఈ క్రమంలో నిధుల సర్దుబాటు కోసం అన్ని మార్గాలను సర్కార్ అన్వేషిస్తున్నది. ఆర్థిక శాఖ ఇప్పటికే పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్ రెడ్డి ముందుంచింది. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి ప్రభుత్వం గ్యారంటీగా ఉండి క్రాప్లోన్ల మాఫీకి అవసరమైన మొత్తాన్ని రుణంగా తీసుకోవాలని మొదట భావించారు. కానీ ఈ అప్పును అదే కార్పొరేషన్ నుంచి తిరిగి చెల్లిస్తే సమస్య లేదని, లేదంటే ఎఫ్ఆర్బీఎం పరిధిలోకి తీసుకురావాల్సి ఉంటుందని ప్రభుత్వానికి ఆర్బీఐ స్పష్టం చేసింది. దీంతో ప్రభుత్వ భూములను బ్యాంకుల వద్ద తనఖాపెట్టి పెద్ద మొత్తంలో రుణాలను తీసుకోవాలని అధికారులు రెండో ప్రతిపాదనను సీఎం రేవంత్ ముందుంచారు.

### ఎఫ్ఆర్ బీఎం పరిధిలోనే.. : సీఎం దృష్టికి అధికారులు

ఆర్బీఐలో కొన్ని నిబంధనల కారణంగా భూములను తాకట్టు పెట్టినా కూడా ఎఫ్ఆర్బీఎం పరిధిలోకి వచ్చే ప్రమాదం ఉందని పలువురు ఆఫీసర్లు సీఎం రేవంత్దృష్టికి తెచ్చారు. దీంతో ప్రభుత్వ భూములను తనఖా పెట్టినా ఎఫ్ఆర్బీఎం పరిధిలోకి రాకుండా ఏం చేయాలనే దానిపై కసరత్తు చేయాలని అధికారులకు సూచించగా, ఆయా భూములను లీజుకు ఇవ్వడం ద్వారా వచ్చే ఆదాయంతో అప్పులు తీర్చుకునేలా ప్రపోజల్రెడీ చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం టీజీఐఐసీ దగ్గరున్న భూముల్లో గతంలో ఎకరా రూ.60 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు పలికిన ల్యాండ్స్ఉన్నాయి. ఆ రేటుకు అనుగుణంగా దాదాపు 200 నుంచి 300 ఎకరాలు వివిధ బ్యాంకుల్లో తనఖా పెట్టడం ద్వారా సుమారు రూ.20 వేల కోట్లు సమకూర్చుకోవాలని రేవంత్ సర్కారు భావిస్తోంది.


# 191 రోజులు గడిచినా హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: హరీశ్ రావు

**- 100 రోజుల్లోనే హామీలు అమలు చేస్తామన్నారు**

**- వృద్ధులు, వితంతువుల పింఛన్లు రూ. 4వేలు, దివ్యాంగులకు రూ. 6వేలు పెంచాలి**

**- 6 గ్యారెంటీలు, 13 హామీల అమలు చేయాలి**

**తొలి అక్షరం/హైదరాబాద్ , 15 జూన్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నీటి మూటలను తలపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ల మీద రాసిచ్చిన కాంగ్రెస్ పార్టీ, 191 రోజులు గడిచినా ఆచరణలో మాత్రం విఫలమైందని మండిపడ్డారు. శుక్రవారం ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కాంగ్రెస్




ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. పక్క రాష్ట్రం ఏపీలో అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని రకాల పించన్లు పెంచారని తెలిపారు. ఒరిస్సా ముఖ్యమంత్రి వరికి కనీస మద్దతు ధర క్వింటల్ కు రూ. 3100 చేస్తూ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని. ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా, వృద్ధులు, వితంతువుల పింఛన్లు రూ. 4వేలు, దివ్యాంగులకు రూ. 6వేలు పెంచుతూ తక్షణం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. 10% మాత్రమే పండించే సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలో చెప్పినట్లుగా అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తామని సీఎం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన 6 గ్యారెంటీలు, 13 హామీల అమలు చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. కాగా హామీలతో పాటు రుణమాఫీ చెప్పిన తేదీలోగా చేస్తే రాజీనామా చేస్తా అని హరీష్ రావు సవాలు విసిరారు.

# బిడ్డకు తండ్రి సెల్యూట్

**తొలి అక్షరం/హైదరాబాద్ , 15 జూన్ :** ఐపీఎస్ అధికారి కుమార్తె ఐఏఎస్ అయ్యారు. ఆ కుమార్తె పేరు ఉమాహారతి. ఆమె తండ్రి ఎన్. వెంకటేశ్వర్లు ఎస్పీగా పనిచేస్తున్నారు. తండ్రి ప్రోత్సాహంతో పట్టువదలని విక్రమార్కుడిలా ఉమాహారతి అయిదో ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ లో మెరిశారు.ఉమా హారతి మూడో ర్యాంక్ సాధించి రికార్డు సృష్టించారు. ఈమెది సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్. తాజాగా ఐఏఎస్ అధికారిణిగా 'రాజ్‌బహదూర్ వేంకట రంగారెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ'కి వచ్చింది ఉమాహారతి. అకాడమీలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న తండ్రి ఐపీఎస్ అధికారి వెంకటేశ్వర్లు కుమార్తెకు సెల్యూట్ చేశారు. హైదరాబాద్ చిల్కూరు ఏరియాలోగలలో శనివారం మధ్యాహ్నం ఈ అత్యంత అరుదైన ఘటన చోటుచేసుకుంది. ఏడుగురు ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులు ప్రాక్టికల్ ట్రెయినింగ్ కోసంకు వచ్చారు. వారికి పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్త్‌కు బదులుగా.. జాయింట్ డైరెక్టర్ డీ మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్ వేంకటేశ్వర్లు స్వాగతం పలికారు. అకాడమీ మరో డిప్యూటీ డైరెక్టర్ సీ నర్మద ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులకు బ్రీఫ్ ప్రజంటేషన్ ఇచ్చారు.కాగా.. ఉమాహారతి హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఐదో ప్రయత్నంలో ఉమా హారతి ర్యాంకు సాధించారు. తండ్రి పోలీసు అధికారి అయినప్పటికీ ఐఏఎస్ అవ్వడం తన లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో ఆమె సివిల్ సర్వీసెస్ ప్రిపరేషన్ గురించి ఉమా హారతి మాట్లాడుతూ.. "2017 నుంచి ప్రిపరేషన్ సాగించినప్పటికీ నా ఆప్షనల్ సబ్జెక్టు విషయంలో కొంత తప్పటడుగు వేయడం వల్ల విజయం సాధించలేకపోయాను. తొలుత జాగ్రఫీ (భూగోళశాస్త్రం)ని ఆప్షనల్ సబ్జెక్టుగా ఎంచుకోవడం వల్ల సరైన స్కోర్ చేయలేకపోయాను. దీంతో ఆంత్రొపాలజీని నా ఆప్షనల్ సబ్జెక్టుగా ఎంచుకున్నారె. ఈ సారి తీసుకున్న నిర్ణయం నన్ను గెలిపించింది. అలాగే ప్రశ్నలకు సమాధానం రాసే విధానంలో కూడా మార్పులు చేశాను. మునుపటి అటెంప్ట్‌లలో ఎక్కువ కంటెంట్ రాయడానికి ప్రాధాన్యత ఇచ్చాను. ఈ సారి డయాగ్రామ్స్ రూపంలో ఆన్సర్లు ఇవ్వడంపై నా దృష్టి కేంద్రీకరించాను." అని తన గెలుపుని వివరించారు.



# 18న రైతుల ఖాతాల్లోకి.. పీఎం-కిసాన్ నిధులు

**తొలి అక్షరం/దిల్లీ, 15 జూన్ :** రైతులకు పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పీఎం-కిసాన్ పథకం 17వ విడత నిధుల విడుదలకు తేదీ ఖరారైంది.జూన్ 18న రూ.2వేలు చొప్పున రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి పర్యటనలో ప్రధాని మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. ఈమేరకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శనివారం వెల్లడించారు.''మోదీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తుంది. గత హయాంలోనూ రైతుల ప్రయోజనాల కోసం ప్రధాని అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం పీఎం-కిసాన్ నిధులకు సంబంధించిన దస్త్రంపైనే చేశారు" అని చౌహాన్ తెలిపారు. ఈ పథకం ప్రారంభించిన నాటినుంచి ఇప్పటివరకు రూ.3.04 లక్షల కోట్లను అర్హులైన రైతులకు పెట్టుబడి సాయంగా అందించినట్లు పేర్కొన్నారు.మోదీ ఈనెల 9వ తేదీన వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజు పీఎంవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయన.. వెంటనే 'పీఎం కిసాన్' 17వ వాయిదా చెల్లింపు దస్త్రంపై సంతకం చేశారు. 2018 నుంచి ఈ పథకం అమలుచేస్తున్నారు. దీనికింద అర్హులైన రైతులకు మూడు విడతల్లో రూ.2వేలు చొప్పున ఏటా రూ.6 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తున్నారు. ఈ పథకంతో 9.3 కోట్ల మంది రైతులకు రూ.20వేల కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది.పీఎం కిసాన్ వెబ్‌సైట్ ఓపెన్ చేసి.. అందులో బెనిఫిషియరీ స్టేటస్ పేజీపై క్లిక్ చేయాలి. ప్రత్యేకంగా ఓపెన్ అయ్యే పేజీలో ఆధార్ లేదా అకౌంట్ నంబర్ ఎంటర్ చేయాలి. 'గెట్ డేటా' బటన్‌పై క్లిక్ చేయగానే పేమెంట్ వివరాలు కనిపిస్తాయి. ఒకవేళ కేవైసీ చేయకపోతే నిధులు జమ కావు. కాబట్టి ఒకవేళ కేవైసీ పూర్తి చేయకుంటే అదే వెబ్‌సైట్‌లో ఇ-కేవైసీ బటన్‌ను క్లిక్ చేసి ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. **తొలిసారి వారణాసికి..** మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మోదీ తొలిసారిగా తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించనున్నారు. ఈనెల 18న అక్కడ సభలో పాల్గొననున్నారు. పీఎం-కిసాన్ నిధుల విడుదలతో పాటు 'కృషి సఖీ'గా శిక్షణ పొందిన స్వయంసహాయక బృందాల మహిళలకు సర్టిఫికెట్లు అందజేయనున్నారు.



# ఆడపిల్లలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- పేద ఇంటి ఆడపిల్లలకు అండగా సిఎం**

**- తెలంగాణ రాష్ట్రానికి పెద్ద కొడుకుల సీఎం రేవంత్ రెడ్డి - కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి**




**తొలి అక్షరం/పెద్దవంగర,జూన్15:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దవంగర మండలానికి సంబందించిన 31మంది లబ్దిదారులకు రూ 31,31,496 విలువగల చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అందజేశారు. కళ్యాణలక్ష్మి పథకాన్ని తొలుత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రపోజల్ చేశారని అదే పథకాన్ని గత పాలకులు కొనసాగించారని కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కాంగ్రెస్ పథకాలే అని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...రానున్న కాలంలో పేదల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలు తప్పక అమలు చేస్తామన్నారు.గత పాలకుల నిర్లక్ష్యపు పాలన వల్ల రాష్ట్ర ఖజానాకు భారీగా దెబ్బ తినటంతో తులం బంగారం అందించలేక పోతున్నామని అన్నారు.వారి దోపిడీని ఎండగట్టి పారదర్శక పాలన అందిస్తామన్నారు.రాష్ట్రంపై బీఆర్ఎస్ మోయలేని భారాన్ని వేసి ప్రజల భవిష్యత్ ను ప్రశ్నార్థకం చేసిందన్నారు.త్వరలోనే కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటుగా తులం బంగారం సైతం అందిస్తా మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో నిరుపేదలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు.తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్,ప్రజాప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు,యూత్ నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యాబోధన

**- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్15:** ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో కార్పోరేట్ స్థాయిలో విద్యాబోధన జరుగుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి తెలిపారు.తొర్రూర్ మండలంలోని హరిపిరాల హైస్కూల్లో ప్రొపేసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్వనిరెడ్డి పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్ అందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యారంగం సమూల మార్పుకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు.అందలో భాగంగా పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.త్వరలోనే విద్యాశాఖ కమిషన్ ఏర్పాటు చేసి విద్యారంగంకు పెద్దపీఠ వేయనున్నట్లు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు యూనిఫామ్స్,పుస్తకాలు పంపిణీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,మధ్యాహ్న భోజనం,ఫ్రీ యూనిఫామ్స్,బుక్స్ పంపిణీ చేస్తుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మంగళ పెల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళ పెల్లి రామచంద్రయ్య,పిఎస్ సిఎస్ చైర్మన్ హరి ప్రసాదరావు,ఎంపీటీసీ వల్లపు గోపమ్మ,మండల అధ్యక్షుడు సంతోష్,సోమ రాజశేఖర్, ఎంపీడీవో శీలార్ సాహెబ్,ఎంఈఓ రాములు,నోడల్ ఆఫీసర్ బుచ్చయ్య,పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వరరావు,అనురాధ,ఏఏపీసి చైర్మన్ మల్లీశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర చారి,మధుకర్, చంద్రప్రకాష్,రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం మోపండి

**- ఏసీ మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలి**

**- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు విజ్ఞప్తి**

**- మండల కాంగ్రెస్ నాయకులు దొడ్డ గురవయ్య**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్15:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం లో నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం మోపాలని ఏసీలో నిల్వ ఉన్న మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని మండల కాంగ్రెస్ నాయకులు దొడ్డ గురవయ్య అన్నారు.మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో ఈ సందర్భంగా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ఎక్కువగా రైతులు వ్యవసాయ మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఎక్కువ విస్తరణంలో మిర్చి పత్తి పంటలను సాగు చేస్తున్నారు.ఇదే అదునుగా భావించిన విత్తన కంపెనీ వారు రైతులను మోసం చేసేందుకు నకిలీ విత్తనాలను కల్తీ పురుగు మందులు సరఫరా చేస్తూ రైతులను నిండా ముంచుతున్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రత్యేక చొరవతో నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.శీతల గిడ్డంగుల్లో ఉన్న మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని 25 వేల ఉన్న మిర్చి ధర 11 వేలకు దిగజారిందని మిర్చి రైతులను వెంటనే ఆదుకోవాలని ఆయన కోరారు.సన్న చిన్న కారు రైతులకు రాయితీల పై వ్యవసాయ యాంత్రికరణ పరికరాలను ప్రభుత్వం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు దొడ్డ గురవయ్య,కాంపాటి వీరయ్య,టెంకటి వెంకటేశ్వర్లు, జాల మల్లయ్య,బండి వీరయ్య,జాల వెంకట నారాయణ,కాంపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేసిన స్థానికులు**




**తొలి అక్షరం/మరిపెడ,జూన్15:** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం లో గిరిజన యువతిపై జరిగిన అత్యాచారానికి నిరసనగా గిరిజన యువకులు నాయకులు కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు.ఎల్లంపేట గ్రామ పరిధిలోని లక్ష్మ తండాకు చెందిన ఒక నిరుపేద కుటుంబం హైదరాబాద్, మియాపూర్,నడిగడ్డ తండా లో మైనర్ బాలిక పై అత్యాచారం ఆ పై హత్య ఆ పై దగ్ధం హైదరాబాద్ నడి బొడ్డు మీద మియాపూర్ నడి గడ్డ తండా లో ఘోర విషాదం శుక్రవారం అదృశ్యం అయిన బాలిక పట్టించుకోని మియాపూర్ పోలీసు యంత్రాంగం ఈ నెల 14న శుక్రవారం ఉదయం 9.30 గంటలకు హత్యాచారం చేయబడి చంపబడ్డ ఆ పై పాప దేహం నిప్పు పెట్టి తగలబడిన వైనం అదృశ్యం అయిన ప్రదేశానికి కేవలం 100 మీటర్ల దూరం లో మైనర్ బాలిక వసంత కాలిపోయిన మృత దేహం లభించింది. నిరుపేద గిరిజన కుటుంబం ఎలాగైనా సరే దోషులను కఠినంగా శిక్షించి వసంతకు న్యాయం చేయాలని గిరిజన యువకులు స్థానికులు అంతా డిమాండ్ చేశారు.

# జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీ



**తొలి అక్షరం/దంతాలపల్లి,జూన్15:** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జడ్పిహెచ్ఎస్ దంతాలపల్లి పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం గ్రామంలో బడిబాట ర్యాలీ తీయడం జరిగింది.ఈ ర్యాలీలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వేణు మాధవ రెడ్డి, మాట్లాడుతూ...అమ్మ ఒడి లాంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన ఉచిత విద్య తో పాటు ఉచిత పుస్తకాలు,నోట్ బుక్స్,రెండు జతల ఏకరూప దుస్తులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ఏ శ్రీదేవి,స్టాఫ్ సెక్రటరీ టి.సురేందర్ గుప్త,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్15:** రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నం రాజశేఖర్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ,ఎంపీటీసీలు గుగ్గిళ్ళ అంబేద్కర్,పాప నాయక్,మండల కాంగ్రెస్ నాయకులు పొట్ల కిరణ్,పత్తి నాగేశ్వరావు,నీరుడు లాజర్,బత్తుల రమేష్,ఎన్ రాములు,మలిదశ ఉద్యమకారులు షేక్ షకీల్ పాషా, నర్సయ్య,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ రెడ్డి సహకార సేవ సొసైటీ నుండి ఆర్థిక సాయం

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్15:** నర్సింహులపేట గ్రామానికి చెందిన మంచినీళ్ళ రవీందర్ రెడ్డి ఇటీవల మృతి చెందారు.ఆయన కుటుంబాన్ని శనివారం తొర్రూర్ రెడ్డి సహకార సేవ సొసైటీ సభ్యులు పరామర్శించారు.ఆయన కుటుంబాని తొర్రూర్ రెడ్డి సహకార సేవ సొసైటీ నుండి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ముద్దం విక్రమ్ రెడ్డి,కోశాధికారి వెన్నం రవీందర్ రెడ్డి,రావుల అనిల్ రెడ్డి,వలపురెడ్డి సూదిరెడ్డి,శౌంఠిరెడ్డి భాస్కర్ రెడ్డి యాలక రఘునాథరెడ్డి,గ్రామ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.



# సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు

తొలి అక్షరం/శేరిలింగంపల్లి,జూన్15:సైబరాబాద్ పోలీస్ డిపార్ట్‌మెంట్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఎస్‌సిఎస్‌సి సహకారంతో సైబర్ క్రైమ్‌లు పెరుగుతున్న ముప్పుపై చర్చించేందుకు సైబర్ క్రైమ్స్ అవేర్‌నెస్ సెషన్‌ను శనివారం శంషాబాద్‌లోని కన్హా శాంతి వనంలో నిర్వహించింది.డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ కె. నర్సింహా నేతృత్వంలో జరిగిన ఈ సెషన్ వివిధ రకాల సైబర్ క్రైమ్‌లను ఎదుర్కోవడానికి అవగాహన చురుకైన చర్యల తక్షణ అవసరాన్ని నొక్కి చెప్పింది. ఆర్థిక మోసం,గుర్తింపు చౌర్యం,రాన్సమ్‌వేర్ దాడులు, గూఢచర్యం వంటి సైబర్ నేరాలు పెరుగుతున్నాయని డీసీపీ కె.నర్సింహా ఎత్తిచూపారు.ఇంటర్నెట్ అనామకత్వం నేరస్థులను గుర్తించకుండా తప్పించుకోవడానికి,వేగవంతమైన సాంకేతిక వృద్ధిని ఎలా ఉపయోగించుకుంటుందో అతను నొక్కి చెప్పాడు.పెట్టుబడి మోసం ,కొరియర్ ట్రాయ్ కాల్ స్కామ్‌లు ప్రబలమైన సమస్యలుగా గుర్తించబడ్డాయి. పెట్టుబడి మోసంలో,మోసగాళ్ళు అధిక రాబడిని వాగ్దానం చేస్తారు నమ్మకాన్ని పొందుతారు.ఆపై డబ్బుతో అదృశ్యమవుతారు.ఫీడెక్స్ స్కామ్‌లో విశ్వసనీయ సంస్థ నుండి నకిలీ పార్శిల్ డెలివరీ ఉంటుంది.మోసగాళ్ళు పోలీసుల వలె నటించడం బాధితులను మోసం చేయడం వారు నేరం చేసినట్లు నమ్ముతారు.వారిపై పోలీసు చర్య తీసుకుంటామని బెదిరించడం అరెస్టులను నివారించడానికి బాధితుడు మోసగాళ్ల బ్యాంక్ ఖాతాకు మొత్తాన్ని బదిలీ చేయడం. పోలీసు చర్య.డిసిపి కె.నర్సింహా అతని బృందం బలమైన,ప్రత్యేకమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించడం, రెండు,కారకాల ప్రమాణీకరణను ప్రారంభించడం, ఇమెయిల్‌లు



లింక్‌లతో జాగ్రత్తగా ఉండటం సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్‌గా ఉంచుకోవడం వంటి సలహాలను అందించారు.సైబర్ క్రైమ్ ట్రెండ్‌ల గురించి తమకు మరియు ఇతరులకు అవగాహన కల్పించడం, ముఖ్యమైన డేటాను క్రమం తప్పకుండా బ్యాకప్ చేయడం.ఎన్‌క్రిప్షన్‌తో పరికరాలను భద్రపరచడం మరియు పబ్లిక్ వైఫై ధృవీకరించని ఏపికె ఫైల్‌లను నివారించడం వంటి ప్రాముఖ్యతను కూడా వారు నొక్కి చెప్పారు.అభిషేక్ కుమార్ (జాయింట్ సెక్రటరీ,ఎస్‌సిఎస్‌సి కె.రాజేంద్ర ప్రసాద్, ఎస్‌సిఎస్‌సి అసోసియేట్ డైరెక్టర్),వై.భాను మూర్తి, (సీనియర్ మేనేజర్, సైబర్ సెక్యూరిటీ),శ్రీనివాస్ కటకం, (ఇన్‌స్పెక్టర్)తో సహా ఎస్‌సిఎస్‌సి,సైబరాబాద్ పోలీస్ డిపార్ట్‌మెంట్ నుండి సైబర్ సెక్యూరిటీ నిపుణులు షాగాని రమేష్,ఇన్‌స్పెక్టర్,తాజా సైబర్ క్రైమ్ ట్రెండ్‌లపై విలువైన అంతర్దృష్టులను అందించారు.ఆచరణాత్మక భద్రతా చిట్కాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సైబర్ క్రైమ్స్ రవీంద్రారెడ్డి, ఏసీపీ చంద్రకాంత్, కూడా తమ నైపుణ్యాన్ని అందించారు.సైబర్ క్రైమ్‌ల బారిన పడే అవకాశం ఉన్న పౌరులు ఎవరైనా సరే, బాధితులు పోలీసులను ఆశ్రయించేందుకు వెనుకాడకూడదని, బాధితులను ఆదుకునేందుకు, సహాయం చేసేందుకు సైబరాబాద్ పోలీసులు ఉన్నారని డీసీపీ ఉద్ఘాటించారు.అనుమానాస్పద కార్యకలాపాలు లేదా సైబర్ క్రైమ్ సంఘటనలను తక్షణమే నివేదించడం వలన మరింత హానిని నిరోధించవచ్చు.నేరస్థులను తీసుకురావడంలో సహాయపడుతుంది. న్యాయం.బాధితులు 1930కి కాల్ చేయడం ద్వారా లేదా ని సందర్శించడం ద్వారా సైబర్ క్రైమ్‌లను నివేదించాలని కోరారు.

## ఘనంగా తెలంగాణ ఉద్యమకారుడు "దాసరి" జన్మదిన వేడుకలు

- దాసరి ప్రకాష్ మంచి ప్రజా ప్రతినిధిగా చూడాలి
- ఎంపీటీసీ ఫోరం రాష్ట కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్




తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్15:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దాసరి ప్రకాష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.శనివారం నెల్లికుదురు మండల కేంద్రంలో దాసరి ప్రకాష్ జన్మదిన వేడుకలను రాష్ట ఎంపీటీసీ ఫోరం కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...ప్రకాష్ భవిష్యత్తులో మంచి నాయకుని ఎదిగి ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నానని ఆకాంక్షించారు.దాసరి ప్రకాష్ తెలంగాణ ఉద్యమంలో చాలా కీలకంగా పాల్గొని జిల్లాస్థాయి మండల స్థాయి ఉద్యమ కార్యక్రమంలో నాయకత్వం వహించి అనేక కార్యక్రమాలు నిర్వహించిరని అన్నారు.దాసరి ప్రకాష్ సామాజిక సంఘాలలో పనిచేసి అనేక మంది బడుగు బలహీన వర్గాలకు సేవాలాందించడం జరిగిందన్నారు.జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో ఘనంగా రోగులకు పండ్లు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్,కాంగ్రెస్ పార్టీడిసిసి ఉపాధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్,మాజీ తొర్రూర్ మార్కెట్ వైస్ చేర్మెన్ జిలకర యాలాద్రి, కాంగ్రెస్ యూత్ జిల్లా నాయకులు మద్ది రాజేష్ బిఆర్ ఎస్ నాయకులు మాదరి ప్రశాంత్,తూళ్ళ వివేక్, సిఎం రేవంత్ సైన్యం జిల్లా అధ్యక్షులు గడ్డమిది వేణు, కాంగ్రెస్ యూత్ నాయకులు శ్రీకాంత్,సీనియర్ జర్నలిస్టులు గొల్లపల్లి విజయ్ గౌడ్,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న జరిగే టీవైజెఎఫ్ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలి

- టీవైజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మహబూబ్

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్15:ఈనెల 17న సోమవారం హైదరాబాదులో జరిగే టీవైజెఎఫ్ సమావేశానికి యూనియన్ సభ్యులు ప్రతి ఒక్కరు విధిగా హాజరు కావాలని టీవైజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మహబూబ్ పేర్కొన్నారు. శనివారం ఆయన సంగారెడ్డిలో మాట్లాడుతూ..యూనియన్ సభ్యుల సమస్యలపై విస్తృత చర్చలు ఉంటాయని దీంతోపాటు యూనియన్ సభ్యుల పిల్లలకు ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య కోసం సర్కులర్లు ఇవ్వబడతాయని,అంతేకాకుండా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డివైజయం టివైజెఎఫ్ చాంబర్ కమిటీ చైర్మన్ పి.వి ప్రభాకర్ రావు హాజరుకానున్నారని తెలిపారు.అంతేకాకుండా ఇతర సమస్యలపై చర్చలు జరిపి మార్గ నిర్దేశం చేయనున్నారని ఆయన తెలిపారు.కనుక ప్రతి జర్నలిస్టు కచ్చితంగా సమావేశానికి హాజరు కావాలని కోరారు.అయితే సమయాభావిం వల్ల సోమవారం ఈ సమావేశం నిర్ణయించారనీ అయితే ఆ రోజు బక్రీద్ పండుగ ఉన్నందున ముస్లిం సోదర జర్నలిస్టులకు మినహాయింపు ఇస్తున్నామని ఆయన తెలిపారు. సమావేశ వివరాలు,సర్కులర్లు వారికి ఇతరుల ద్వారా చేరేలా చూస్తామని ఆయన అన్నారు.ఇతర జర్నలిస్టులు కచ్చితంగా హాజరుకావాలని ఇది మన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు,డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆదేశాలనీ ఆయన తెలిపారు.




## పేరుకే ట్యాంక్ కానీ ఊర్లోకి రాని మిషన్ భగీరథ నీళ్లు

- రకరకాల రోగాలతో సతమతమవుతున్న ప్రజలు
- పట్టించుకోని మిషన్ భగీరథ సంబంధిత అధికారులు

తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్15:తిరుమలాయపాలెం మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలో మిషన్ భగీరథులు నీళ్లు రాక తాగునీరు సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దమ్మాయిగూడెం గ్రామంలో రకరకాల రోగాలతో చర్మ వ్యాధులతో కొట్టుమిట్టాడుతున్నారు. దమ్మాయిగూడెం గ్రామంలో గత నాలుగు సంవత్సరాల క్రితం మంచినీటి మిషన్ భగీర నీళ్లు గత ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు రావడం వలన ప్రజలు సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉన్నారు.కానీసమస్య ఎక్కడ మొదలైందంటే పాడుబడ్డ బావి గత 10సంవత్సరాల నుంచి మంచినీరు సరఫరా వదలని బావి లో నీరును బయటికి వదలకుండా నీళ్లను శుద్ధి చేయకుండా పేరుకి బీచింగ్ పౌడర్ అధికంగా కలిపి ఊర్లో జనాలకి నీళ్లను పంపిణీ చేయడం వల్ల నీరు కలుషితం నీళ్లు ఊర్లో ప్రజలు మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయని యధావిధిగా వస్తున్నాయి.అనుకోని ఆ నీళ్లు మంచినీళ్లు అనుకొని తాగడం వల్ల ప్రజలు చాలా సమస్యలతో రోగాలతో ఉంటున్నారు.మధ్యలో పైపులైన్లు లీకేజీ అయినా కూడా పట్టించుకోని యంత్రాంగం. కావున ఈ సమస్యను వెంటనే సంబంధిత అధికారులు స్పందించి



వెంటనేచర్యలుతీసుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రుణాల మంజూరులో వెలుగు అధికారుల నిర్లక్ష్యమా...?

- మహిళాలు నిరక్షరాస్యతతో చేతివాటం
- పట్టించుకోని అధికారులు



తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్15:స్వయం సహాయక సంఘాలకు రుణం మంజూరులో నర్సింహులపేట మండలంలోని కొందరు వీవోఏలు, సీసీలు,ఏపీఎం లు ఆడిందే ఆటగా నడుస్తోంది. రుణాలు మంజూరు చేసినందుకు పర్సంటేజీలు ఇవ్వాల్సిం దేనంటూ హుకూం జారీ చేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.డబ్బు ఎందుకు ఇవ్వాలని అడిగితే మీకు రుణాలు ఇప్పిస్తున్నామని, బుక్ లు,తీర్మానం రాస్తున్నాం కాబట్టి డబ్బు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సభ్యులు ప్రశ్నిస్తే సంబంధిత వీవోఏలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ దూషిస్తున్నారని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలాచోట్ల వీవోఏల పెత్తనం సాగుతోంది. స్వయం సహాయక సంఘాల సభ్యుల నిరక్షరాస్యత, అవగాహన లేకపోవడం ఆసరాగా చేసుకుని వసూళ్లకు పాల్పడుతున్నారు. చేయి తడపనిదే రుణాలు మంజూరు చేయడం లేదని తెలుస్తోంది. ఉన్నత అధికారులు దృష్టి సారించి సంబంధిత వివోఏలు,సీసీ,ఏపీఎంలపై చర్యలు తీసుకోవాల్సిందిగా మహిళా సంఘ సభ్యులు కోరుతున్నారు.

# ఈనెల 17న జరిగే సమావేశానికి టీవైజెఎఫ్ యూనియన్ సభ్యులు హాజరు కావాలి

**-టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్15:** తెలంగాణలోని తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ జర్నలిస్టుల సమస్యలపై పోరాటం సాగించి వారి సమస్యలను తీర్చడంలో ఎల్లవేళలా ముందుంటుందని టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు డాక్టర్ తనుగుల జితేందర్ రావు అన్నారు.శుక్రవారం హైదరాబాదులో స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...సమస్యలను జర్నలిస్టులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ఆ సమస్యలు పరిష్కారం జరగడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిదని ఆయన అన్నారు. జర్నలిజం ఎంతో విలువైనదని ఇందులో సమయం,సందర్భం అని లేకుండా 24 గంటలు సమస్యలను వెలుగులోకి తేవడంలో జర్నలిస్టుల కృషి అభినందనీయమని ఆయన అన్నారు.ఈనెల 17న హైదరాబాదులోనీ టివైజెఎఫ్ చాంబర్ కమిటీ చైర్మన్ పీ.వీ ప్రభాకర్ రావు కార్యాలయం చిరునామా ఇంటి నెంబర్: 8-2-467/4/ఏ/2/1 రోడ్డు నెంబర్ 5 హెూప్ హేమ సాయి అపార్ట్మెంట్స్ బంజారాహిల్స్ హైదరాబాద్ లో నిర్వహించే టీవైజెఎఫ్ రాష్ట్ర స్థాయి సమావేశానికి టీవైజెఎఫ్ యూనియన్ సభ్యులు ప్రతి ఒక్కరు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.సమావేశం అనంతరం భోజన కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు,కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజులను తగ్గించాలని రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల విద్యాధికారులు ఇచ్చిన సర్క్యులర్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా యూనియన్ జర్నలిస్టుల సమస్యలపై ప్రధానంగా చర్చలు ఉంటాయని ఆయన అన్నారు.ఈ సమావేశానికి టీవైజెఎఫ్ చాంబర్ కమిటీ చైర్మన్ పి.వి ప్రభాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు.కనుక యూనియన్ లోని ప్రతి జర్నలిస్టుకచ్చితంగా సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

# ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

**-టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ తనుగుల జితేందర్ రావు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్15:**టీవైజెఎఫ్ యూనియన్ జర్నలిస్ట్ పిల్లలకు మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని టివైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు డిమాండ్ చేశారు.ఆయన ఆదేశాల మేరకు టీవైజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మహబూబ్ మెదక్ జిల్లా అధ్యక్షులు మధుసూదనా చారి తో కలిసి శనివారం మెదక్ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఏ.డి విజయ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు మాట్లాడుతూ...అహర్నిశలు ప్రజా సమస్యలపై పోరాడీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని ఆయన కోరారు.రాష్ట్రంలో చాలా మటుకు ప్రైవేటు,కార్పోరేట్ పాఠశాలలు నిబంధనలను సక్రమంగా పాటించకున్నా ఇటు జర్నలిస్టులు,అటు ప్రభుత్వం చూసి చూడనట్టు వ్యవహరిస్తుందని వాపోయారు.అందుకు కారణం విద్యాసంస్థలపై ఉన్న గౌరవమేననీ ఆయన అన్నారు.ఏది ఏమైనప్పటికీ టివైజెఎఫ్ యూనియన్ సభ్యుల పిల్లలకు ఉచిత విద్యను అందించడానికి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు సానుకూలంగా స్పందిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏ.డి విజయ మాట్లాడుతూ..ఈ విషయం విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రైవేటు,కార్పొరేటర్ పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి న్యాయం జరిగేలా చూస్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల్ ప్రెసిడెంట్ మాల్ దొడ్డి కృష్ణ,సిల్క్ షేక్ మండల ప్రెసిడెంట్ లక్ష్మణ్ రాజు,మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ,పాపన్నపేట్ సభ్యుడు సంగమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# tscab చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన మేనేజింగ్ కమిటీ

**తొలి అక్షరం/హైదరాబాద్ , 15 జూన్ :** ఈరోజు శనివారం హైదరాబాద్ tscab ప్రధాన కార్యాలయంలో tscab చైర్మన్ మార్నేని రవీందర్ రావు గారి అధ్యక్షతన మేనేజింగ్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మరియు వైస్ చైర్మన్ కొత్తకుర్మా సత్తయ్య మరియు పాలకవర్గ సభ్యులైన అదిలాబాద్ డిసిసిబి చైర్మన్ ఆది బోజరెడ్డి,ఖమ్మం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మహబూబ్ నగర్ డిసిసిబి చైర్మన్ కొరమోని వెంకటయ్య,మెదక్ డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి,నిజామాబాద్ డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి వారందరిని ఈ రోజు టిసిసిబిఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరిధర్ మరియుతెలంగాణ డిస్టిక్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆఫీసర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రియాజుద్దీన్, జనరల్ సెక్రెటరీ సర్వేశ్వరరావు, కోశాధికారి అభయ్ కుమార్, tscab ఉద్యోగ సంఘాల నేతలు సన్మానించారు. ఈ సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ గారు మరియు టెస్కేబ్ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.







# కట్టడాల కూల్చివేసి రాక్షసానందం పొందుతున్నారు : జగదీశ్ రెడ్డి ఫైర్




**తొలి అక్షరం/సూర్యాపేట, 15 జూన్ :** ప్రజా ఉద్యమాలు తమకి కొత్త కాదనీ, మున్ముందు వాటి ద్వారానే రాక్షస పాలనను అడ్డుకుంటామని మాజీ మంత్రి సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి వెల్లడించారు.ఇది సూర్యాపేటలో జరుగుతున్న అరాచక పాలనకు మరో నిదర్శనమే రెస్టారెంట్ కూల్చివేతని ఆయన మండిపడ్డారు. శనివారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి సద్దల చెరువు పక్కనే ఉన్న జాజు రెస్టారెంట్ వద్ద జరిగిన కూల్చివేతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం రాజకీయ కక్షతోనే ప్రజలు ఓట్లు వేయలేదని ఉద్యోగులను, వ్యాపారులను ఇతర పార్టీల రాజకీయ నాయకులను ప్రాణాలు కాపాడే డాక్టర్లపై కూడా దాడులు చేయడం జరుగుతుందని ఆరోపించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా భవనాలు కూల్చడం సరికాదన్నారు.జాజు హెూటల్ ఎత్తు ప్రాంతంలో ఉన్నదని సూర్యాపేట సగం కొట్టుకు పోయిన ఇక్కడికి నీళ్లు వచ్చే అవకాశం లేదని ఆయన చెప్పారు. ఐదు నెలల క్రితం ఎఫ్ పిఎస్ పరిధిలో ఉందని నోటీసులు ఇచ్చారని ఇది కొత్త నిర్మాణం కాదని 25 సంవత్సరాల క్రితం కొనుగోలు చేశారని, కొందరు నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ట్యాంక్ బండ్ అభివృద్ధి చెందడంతో ఆహ్లాదం కొరకు వచ్చే వారికి రుచికరమైన ఆహారం అందించేందుకు హెూటల్ గా మార్చి ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చి చెరువు కట్ట కంటే ఐదారు ఫీట్ల ఎత్తులో తమ హెూటల్ ఉందని వారు ఇచ్చిన నోటీసే తప్పని సమాధానం ఇచ్చామని తెలిపారు. నోటీసుకు సంజాయిషి ఇవ్వకుండా కొందరు కూల్చి వేతలకు పాల్పడడం ఏంటని ప్రశ్నించారు.అధికారులు నిబంధనల ప్రకారం పని చేయాలి తప్ప దారిన పోయే దానయ్యలు చెబితే కూల్చివేతలకు పాల్పడవద్దని హితవు పలికారు. నిబంధనలకు విరుద్ధంగా కూల్చివే తలకు పాల్పడిన అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఈ విషయమై కలెక్టర్,ఎస్పీలకు విన్నవించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, జెడ్పిటిసి జీడి భిక్షం,కౌన్సిలర్ తహెర్ పాషా,గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వి, నాయకులు ఉప్పల ఆనంద్, గండూరి ప్రకాష్, మారిపెద్ది శ్రీనివాస్, ఆకుల లవకుశ, తూడి నరసింహారావు,బెల్లంకొండ యాదగిరి,సునీల్ రెడ్డి,సుంకరి రమేష్,మద్ది శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగు భద్రయ్యకి నివాళులర్పించిన మండల బిఆర్ఎస్ నాయకులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్15:**తొర్రూర్ మండలం గుర్తూర్ గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మెరుగు ప్రకాష్ గౌడ్ తండ్రి మెరుగు భద్రయ్య(70) అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎం లో శనివారం మరణించగా పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి అంతిమ యాత్రలో తొర్రూర్ జెడ్పిటిసి బిఆర్ఎస్ పార్టీ మహబూబాద్ జిల్లా నాయకులు మంగళపల్లి శ్రీనివాస్ పాల్గొని నివాళులర్పించారు. గ్రామ ఎంపీటీసీ మెరుగు మాధవి రమేష్ ,మాజీ సర్పంచ్ సింగారం కుమార్ సీనియర్ గుద్దేటి మల్లయ్య, నాయకులు సింగల్ విండో డైరెక్టర్ కల్వకొలను జనార్దన్ రాజు జాటోటీకు నాయక్, కడారి నరసింహారెడ్డి,పాపిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల వెంకన్న,ముద్దం వీరారెడ్డి,మాచర్ల వీరేష్,సింగారం శ్రీనివాస్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఈదురు వెంకన్న,నరసయ్య,బొర్ర శంకర్, ముఖ్య నాయకులు, మహిళలు,యువకులుపెద్దఎత్తునఅంతమయాత్రలో పాల్గొన్నారు.


# ఆదివాసి ఎరుకల విద్యార్థులకు ప్రత్యేక సీట్లు కేటాయించాలి

**- తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు**

**తొలి అక్షరం/హైదరాబాద్,15:** రాష్ట్రంలోని 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో ఆదివాసి ఎరుకల విద్యార్థులకు ప్రత్యేక సీట్లు కేటాయించాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు డిమాండ్ చేశారు. ఏకలవ్యులు అంటేనే ఎరుకల కులస్తులని అటువంటి ఎరుకల విద్యార్థులకు ఏకలవ్య రెసిడెన్షియల్ లో అవకాశాలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నాంపల్లి లోని తెలంగాణ ఈ ఎం ఆర్ ఎస్ సొసైటీ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇతర గిరిజన తెగలకు అధిక ప్రాధాన్యత తోపాటు అధిక సీట్లు ఇస్తున్నారని తెలిపారు. పేరు ఏకలవ్య సీట్లు మాత్రం లంబాడా కోయ గొండు తెగలకే ఇస్తున్నారని మండిపడ్డారు. ఆదివాసి ఎరుకల జాతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి తెలంగాణలోని 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో ఎరుకల విద్యార్థుల కోసం అధిక సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో మా వాటా సీట్ల కోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేతిరి రాజశేఖర్, పాత పల్లి నరసింహ, పల్లకొండ కల్పన, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అరంగేట్రంలోనే ఆకట్టుకున్న ఆకాంక్ష చౌదరి..

**తొలి అక్షరం/హైదరాబాద్,15:** తారామతి బారామతి ఆడిటోరియంలో శనివారం జరిగిన ఆకాంక్ష చౌదరి కూచిపూడి రంగప్రవేశ కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. జాన్సీ చౌదరి, పవన్ చౌదరి దంపతుల కుమార్తె ఆకాంక్ష చౌదరి తన కూచిపూడి రంగ ప్రవేశంలో భాగంగా ప్రదర్శించిన ప్రత్యేక నృత్య ప్రదర్శన అందరిని అలరించింది. తెలంగాణ తెలుగు సాంస్కృతిక కార్యక్రమాలలో వివిధ సందర్భాలలో ఆమె ప్రదర్శనలకు అనేక ప్రశంసలు లభించాయి. బ్రహ్మకుమారీస్ నిర్వహించిన అవగాహన శిబిరంలో కూడా ఆమె అద్భుత ప్రదర్శన ఇచ్చింది. తారామతి బారామతి వేదిక గా జరిగిన కూచిపూడి రంగ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా జస్టిస్ చల్లా కోదండరాం, సంగీత నృత్య భారతి అకాడమీ డైరెక్టర్ పద్మ హేమంత్, నాట్య స్వర ఆర్ట్ క్రిటిక్ కన్వీనర్ జీవీ అన్నారావు హాజరై మాట్లాడారు.



## 'వెల్‌కమ్ చీఫ్'.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై హీరో మనోజ్ ఆసక్తికర పోస్ట్



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనకు ఏపీ క్యాబినేట్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా కీలకమైన పదవి దక్కింది. వీటితో పాటు పవన్ ఆశించిన పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అలాగే పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను జనసేన అధినేతకు అప్పగించారు.ఈ నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎంగా నియమితులైన పవన్ కల్యాణ్ కు శుభాకాంక్షలు, అభినందనలు వెల్లు వెత్తుతున్నాయి. పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు ఆయనకు విషెస్ చెబుతున్నారు. తాజాగా టాలీవుడ్ రాక్ స్టార్ మంచు మనోజ్ పవన్ కు అభినందనలు తెలియజేశారు. 'పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం అఫ్ ఆంధ్ర ప్రదేశ్, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలకి మంత్రిగా నియమితులైనందుకు సంతోషంగా ఉంది.మెరుగైన సమాజం కోసం మీ నిర్విరామ కృషి, అంకితభావం, నిబద్ధతకు ఎట్టకేలకు ఫలితం దక్కింది.మీరు మా అందరికీ స్ఫూర్తినిస్తూనే ఉండండి. ప్రొడక్టివ్, ఎఫెక్టివ్ పాలన రావాలని కోరుకుంటున్నాను. వెల్కమ్ చీఫ్' అని ట్వీట్ చేశాడు మనోజ్. ప్రస్తుతం ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో జనసేన అధిపతిగా పవన్ కల్యాణ్ కీలక పాత్ర పోషించారు. ఆయన పిఠాపురం నుంచి భారీ మెజారిటీతో గెలవడమే కాకుండా ఆ పార్టీ పోటీ చేసిన అన్ని చోట్ల తన అభ్యర్థులను గెలిపించుకున్నారు. ఈ కారణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏకంగా ఐదు శాఖలు పవన్ కల్యాణ్ కు కేటాయించారు. ఇక ల విషయానికి వస్తే.. మనోజ్ ప్రస్తుతం రెండు ల్లో నటిస్తున్నాడు. మిరాయిలో నెగెటివ్ రోల్ లో కనిపించనుండగా, వాట్ ద ఫిష్ లో హీరోగా నటిస్తున్నాడు. త్వరలోనే ఈ లు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.



## స్టైలిష్ తాప్సీ..

స్టైలిష్ దుస్తుల్లో తళుక్కున మెరిసింది తాప్సీ ట్రెండీ దుస్తుల్లో హాట్‌గా దర్శనమిచ్చింది దక్షా నగర్కర్ మిమ్మల్ని మీరు తెలుసుకోవాలన్న కోరిక ఇతర ఆకాంక్షలకు ఫుల్‌స్టాప్ పెడుతుంది. 'స్వయంభూ'లో తన పాత్ర కోసం సన్నద్ధమవుతున్న నిఖిల్ కొత్త ఫొటోలను పంచుకున్నారు. ఇలా సామాజిక మాధ్యమాల వేదికగా సినీతారలు పంచుకున్న ఆసక్తికర అప్‌డేట్స్ మీకోసం..తాప్సీ

## కన్నడ నటుడు దర్శన్‌కి షాక్, పోలీస్ కస్టడీ పొడిగింపు



చిత్రదుర్గ వాసి రేణుకాస్వామిని దారుణంగా హత్య చేసిన కేసులో కన్నడ నటుడు దర్శన్, పవిత్ర గౌడ్, మరికొందరిని మంగళవారం అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.వీరికి తొలుత ఆరు రోజుల పోలీసు కస్టడీ విధించగా, అది రేపు ఆదివారంతో ముగియనుంది. అయితే రేపు ఆదివారం కావడంతో పోలీసులు వారిని ఒకరోజు ముందుగానే కోర్టు ముందు హాజరుపరిచారు. వారి కస్టడీని పొడిగించాలని పోలీసులు కోర్ట్ ని అభ్యర్థించగా, దానికి న్యాయమూర్తి ఆమోదం తెలిపారు, అదనంగా ఐదు రోజుల పోలీసు కస్టడీకి ఆదేశాలు జారీ చేశారు.వారి కోర్టుకు హాజరు కావడానికి ముందు, 15 మంది నిందితులు అన్నపూర్ణేశ్వర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు, ప్రస్తుతం వారిని అదుపులోకి తీసుకుని ఒకేసారి కోర్టు ముందు హాజరుపరిచారు. తదుపరి విచారణకు మరియు కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలను పొందడానికి అదనపు సమయం అవసరమని పోలీసు న్యాయవాదులు వాదించారు. తొలుత తొమ్మిది రోజులు కోరగా, ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం చివరికి వారి కస్టడీని ఐదు రోజుల పాటు పొడిగించినట్లు తెలుస్తుంది.

## మినిస్టర్ పవన్‌కల్యాణ్.. అత్యంత ఖరీదైన బహుమతి ఇచ్చిన వదినమ్మ సురేఖ

**హైదరాబాద్:** తాజా ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో సినీ నటుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఘన విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. పిఠాపురం నుంచి పోటీ చేసిన ఆయన గెలుపొందడమే కాదు, పార్టీ నుంచి బరిలో నిలిచిన ప్రతీ అభ్యర్థి గెలిచేలా అహర్నిశలు శ్రమించారు.అంతేకాదు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పదవితో పాటు, పంచాయతీరాజ్ సహా కీలక శాఖలను దక్కించుకున్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అన్నయ్య చిరంజీవి కుటుంబాన్ని కలిసేందుకు పవన్ హైదరాబాద్ వచ్చారు.ఆయన వదినమ్మ సురేఖ అత్యంత ఖరీదైన మోంట్‌బ్లాంక్ పెన్నును బహుమతిగా ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిరంజీవి తన సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకున్నారు. సురేఖ స్వయంగా పెన్నును తీసి, పవన్ జేబులో పెట్టగా అది చూసి పవన్ తెగ సంతోషపడ్డారు. అప్పటికే ఆయన వద్ద ఉన్న పెన్ను తీసి చూపించగా, 'ఇది కూడా అట్టిపెట్టుకో' అన్నట్లు సురేఖ చెప్పారు. ఆ వెంటనే ఒకవైపు నుంచి చిరంజీవి, మరోవైపు నుంచి పవన్ సతీమణి అన్నాలెజినోవా వచ్చి ఫొటో దిగారు.'తెలుగు ప్రజల ఆకాంక్షల్ని నిజం చేస్తావని ఆశిస్తూ, ఆశీర్వదిస్తూ.. వదిన, అన్నయ్య' అంటూ చిరంజీవి వీడియోను ముగించారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతోంది. అత్యంత ఖరీదైన విలాసవంతమైన ఉత్పత్తులను మోంట్‌బ్లాంక్ అందిస్తుంది. లగ్జరీ పెన్నులు, రీఫిల్స్, బ్యాగ్స్, లెదర్ వస్తువులు, వాచీలు, సెంట్స్ తదితర గిఫ్ట్‌లను తయారుచేస్తుంది. వీటి ఖరీదు కూడా అంతే



ఎక్కువగా ఉంటుంది. సురేఖ.. పవన్‌కు ఇచ్చిన మోంట్ బ్లాంక్ డిస్నీ ఎడిషన్ పెన్నుల ధరల శ్రేణి రూ.90 వేల నుంచి రూ.2.60లక్షల వరకూ ఉంది.

## "నా కొడకల్లారా ఒక్కొక్కరికి తాట తీసేస్తా".. అల్లు అర్జున్ ఊర మాస్ వార్నింగ్..

ప్రజెంట్ సోషల్ మీడియాలో.. సినిమా ఇండస్ట్రీలో ..అల్లు అర్జున్ కి సంబంధించిన వార్తలు ఏ రేంజ్ లో వైరల్ గా మారాయో మనం చూస్తూనే ఉన్నాము. మరీ ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ – మెగా ఫ్యాన్స్ అల్లు అర్జున్ ను ఓ రేంజ్ లో ఆడేసుకుంటున్నారు.అయితే ఇలాంటి క్రమంలోనే అల్లు అర్జున్ కి సంబంధించిన ఒక వార్త జెట్ స్పీడ్ లో ట్రెండ్ అవుతుంది. సోషల్ మీడియాలో అల్లు అర్జున్ ని ఏకిపారేసే జనాలు ఎక్కువ మంది అయిపోతున్నారు.అల్లు అర్జున్ సైలెంట్ గా ఉన్నారు అని తెలిసి విర్రవీగి పోతున్నారు . ఇలాంటి క్రమంలోనే పుష్ప2 సినిమాలో ఓ మాస్ డైలాగ్ను ఆడ్ చేశారట . 'నా కొడకల్లారా ఒక్కొక్కడికి తాట తీసేస్తా.. ప్యాంట్ విప్పిపోయిస్తా'.. అనే డైలాగును ఆడ్ చేసినట్లు తెలుస్తుంది. ఇది కేవలం ఎవరైతే ఆయనను టార్గెట్ చేసి ట్రోల్ చేస్తున్నారో.. ఆయన తప్పు లేకుండా ఆయనను హింసిస్తున్నారు.. అలాంటి వాళ్లకు వర్తించేలా పుష్ప2 లో ఈ ఘాటు డైలాగులు యాడ్ చేయబోతున్నారట.ఇదే న్యూస్ ఇప్పుడు లీక్ అయ్యి నెట్టింట వైరల్ గా మారింది. దీంతో అల్లు అర్జున్ ఫ్యాన్స్ ఓ రేంజ్ లో చిల్ అవుతున్నారు . నిజంగా ఆ డైలాగ్ ఈ సినిమాలో పెడితే సూపర్ డూపర్ హిట్ అవ్వడం పక్క అంటున్నారు . చూద్దాం మరి ఇది కేవలం పుకారేనా..? లేకపోతే నిజంగానే సుకుమార్ ఇలాంటి ఓ బిగ్ రిస్క్ చేయబోతున్నాడు.. అనేది తెలియాలి అంటే సినిమా రిలీజ్ అయ్యే వరకు ఆగాల్సిందే..!!





## లావణ్యకి మరో పెళ్లి ప్రపోజల్.. దిమ్మతిరిగే జవాబు ఇచ్చిన మెగా కోడలు

సీరియల్స్‌తో తన కెరీర్ నీ మొదలుపెట్టిన లావణ్య త్రిపాఠి.. అందాల రాక్షసి సినిమాతో.. హీరోయిన్ గా మారిపోయింది. మొదటి సినిమాతోనే తన అందంతో..అందరి దృష్టిని ఆకట్టుకున్న లావణ్య ఆ తరువాత భలే భలే మగాడివోయ్, సోగ్గాడే చిన్నినాయన వంటి హిట్ సినిమాలతో తెలుగులో..తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది.ఇక మిస్టర్ అనే సినిమా సెట్స్ మీద.. మెగా హీరో వరుణ్ తేజ్ ని కలిసిన లావణ్య త్రిపాఠి..అతని ప్రేమలో కూడా పడిపోయింది. అప్పటినుంచి వీళ్లిద్దరి మధ్య ..ప్రేమాయనం సీక్రెట్ గానే నడిచింది. అప్పుడప్పుడు మీడియాలో వీళ్ళిద్దరి గురించి.. వార్తలు వినిపించాయి కానీ ఇద్దరు వాటిని కొట్టి పారేశారు. ఇక ఎట్టకేలకు గతేడాది.. నవంబర్లో వీళ్ళిద్దరూ పెళ్లి చేసుకున్నారు.మెగా కోడలిగా కూడా లావణ్య.. తన బాధ్యతలను బాగానే నిర్వర్తిస్తోంది. అయితే అనుకోకుండా.. దురదృష్టవ సాత్తు లావణ్య కాలికి చిన్న ఫ్రాక్చర్ అయిందట. దీంతో షూటింగ్లోకి కూడా సెలవు పెట్టి.. ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటుంది ఈ భామ. ఈ నేపథ్యంలోనే అభిమానులతో ఇంస్టాగ్రామ్ లో.. ప్రశ్నలకు రిప్లై ఇస్తాను అని చెప్పడంతో అభిమానులు ఆమెపై ప్రశ్నల వర్షం కురిపించారు.అందులో ఒక వీరాభిమాని.. ఆమె అంటే తనకి చాలా ఇష్టం అని.. ఈ జన్మలో పెళ్లి చేసుకోలేకపోయాను.. వచ్చే జన్మలో అయినా నన్ను పెళ్లి చేసుకుంటావా.. అని లావణ్య త్రిపాఠి ని అడిగాడు. దానికి మెగా కోడలు "హిందూయిజం ప్రకారం పెళ్లిళ్లు స్వర్గంలో నిశ్చయించబడతాయి అంటారు. ఒకసారి పెళ్లి చేసుకుంటే వాళ్ళిద్దరి బంధం ఏడు జన్మలు ఉంటుంది" అంటూ ఈ జన్మలో మాత్రమే కాదు వచ్చే ఏడు జన్మల్లో కూడా వరుణ్ తేజ్ తన భర్త అని చెప్పింది లావణ్య త్రిపాఠి.దీంతో ఆమె జవాబు అదిరిపోయింది.. అని అభిమానులు కూడా కామెంట్స్ చేస్తున్నారు. ఇక సినిమాల పరంగా చూస్తే ఈ మధ్యనే లావణ్య త్రిపాఠి మిస్ పర్ఫెక్ట్ అనే వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకి వచ్చింది. ప్రస్తుతం లావణ్య త్రిపాఠి తనల్ అనే ఒక తమిళ్ సినిమా తో బిజీగా ఉంది.